జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 27 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 7

# 41 మంది మావోయిస్టుల లొంగుబాటు

- లొంగిపోయిన వారిలో 12 మంది మహిళలు, 29 మంది పురుషులు
- లొంగిపోయిన మావోయిస్టులపై ఒక కోటి 19లక్షల రివార్డ్




**చర్ల, నవంబర్ 26: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన చత్తీస్గడ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమగ్ర నక్సల్ నిర్మూలన విధానం శాంతి, సంభాషణ అభివృద్ధి ఆధారంగా నిరంతర ప్రయత్నాల ఫలితంగా

మిగతా 2 లో...



## రాజ్యాంగబద్ధంగా నిష్పక్షపాతంగా

# ఎన్నికలు నిర్వహిస్తాం...

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 26, ప్రజా జ్యోతి:** జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. బుధవారం స్థానిక ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లు, ప్రక్రియలపై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో భాగంగా రేపటి నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని, ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 29 సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు, మొదటి విడతలో మారుమూల, సమస్యాత్మక ప్రాంతాలను ప్రాధాన్యంగా తీసుకుని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, అశ్వాపురం, బూర్గంపాడు , పినపాక, మణుగూరు,

మిగతా 2 లో...



## సమాజ హితం

# ' కోరం' అభిమతం

- ఎమ్మెల్యే అయినా కానీ సాధారణ వ్యక్తిలా
- హంగు, ఆర్భాటం లేని మనిషి

**ఇల్లందు, నవంబర్ 26, ప్రజాజ్యోతి:** సాధారణంగా చిన్నపాటి ప్రజా ప్రతినిధి అయితేనే ఎంతోమంది.. మంది మార్బలంతో తిరుగుతుండడం మనం చూస్తూనే ఉంటాం. కానీ ఆయన ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయినప్పటికీ ఏలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా చాలా సాధారణ వ్యక్తుల కొనసాగుతున్నారు. ఆయన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య. సమాజ హితం ' కోరం' అభిమతం అనేది అయన నైజం. ప్రతిక్షణం ప్రజల సేవ కై తపించే ప్రజా సేవకుడిగా.. ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రజా బాంధవుడిగా... ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలాగా భావించే ప్రజా పాలకుడిగా... ప్రజల సుఖదుఃఖాల్లో నేనున్నానంటూ నడిచే ప్రజాప్రతినిధిగా.. నిగర్విగా.. నిరాడంబరుడిగా.. ప్రజా ప్రతినిధిగా ప్రజల్లోనే ఉంటూ ప్రజలతోనే తింటూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకన్న అంటూ అన్ని వర్గాల ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉంటే ఏదో ఫైవ్ స్టార్ హోటల్, పెద్ద హోటల్ లో టిఫిన్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. కానీ ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం స్థానిక జెకె కాలనీలోని రోడ్ల వెంబడి ఉన్న తోపుడు బండిపై టిఫిన్ చేసి అందరి మన్ననలు పొందుతున్నాడు. తాము అనుకున్న వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిచి సాధారణంగా ఉండడం పట్ల నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా నాయకుడు వద్దిరాజు రవన్న : సీతాలక్ష్మి

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు పై విమర్శలను ఖండించిన కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం, నవంబర్ 26 (ప్రజా జ్యోతి ):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవన్న ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెంలో మున్నూరు కాపు సంఘం పేరుతో హడావిడి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు విమర్శలు చేయడం సరికాదని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. హడావిడి చేసే నాయకుడు ఆయన కాదని, ప్రజా నాయకుడని ఎవరికి ఏ అవసరం వచ్చినా నేను న్నాను అనే నాయకుడు వద్దిరాజు రవి చంద్ర అని అన్నారు. కుల మతంతో ఎటువంటి సంబంధం లేకుండా ఎవరు అవసరం ఉంది అన్న తీర్చే నాయకుడని అన్నాడు. స్థానిక కాపు సంఘ పెద్దల ఆహ్వానం మేరకే మున్నూరు కాపు భవనాన్ని సందర్శించారని గుర్తు చేశారు. భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. బీసీలను 42% రిజర్వేషన్ పేరుతో నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఉన్న రిజర్వేషన్ ఇచ్చే పరిస్థితులలో కూడా లేని ప్రభుత్వం. కాంగ్రెస్ వైపే బీసీ ఉప కులాలు ఉన్నాయని చెప్పడం సిగ్గుచేటు అని తెలిపారు.

# మావోయిస్టుల డంప్ స్వాధీనం

**చర్ల, నవంబర్ 26 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన చత్తీస్గడ్ సుక్మా జిల్లాలో సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు నక్సల్ నిర్మూలన ఆపరేషన్ జరుగుతోంది. ఈ సందర్భగా బుధవారం నక్సల్స్ ఉనికి గురించి సమాచారం అందడంతో, 150 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ అజయ్ కుమార్ నాయకత్వంలో జి /ఎఫ్ / క్యూఏటి 150 బి యెన్ సి ఆర్ పీ ఎఫ్ జిల్లా దళం యొక్క ఉమ్మడి బృందం, క్యాంప్ పాలగూడ నుండి పాలగూడ ఇట్టపారా గ్రామం చుట్టుపక్కల అటవీ కొండల వైపు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం




బయలుదేరింది. ఈ ఆపరేషన్ సమయంలో బుధవారం ఉదయం 09:15 గంటలకు, భద్రతా దళాల సిబ్బందికి భారీ నష్టం కలిగించే ఉద్దేశ్యంతో నక్సల్స్ దాచిపెట్టిన ఆయుధాలు, పేలుడు పదార్థాలు ఇతర నక్సల్ పదార్థాలతో సహా భారీ మొత్తంలో డంప్ మెటీరియల్ను

మిగతా 2 లో...

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)

పాలగూడ ఇట్టపారా గ్రామ అటవీ కొండలలో స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా, మావోయిస్టుల ప్రణాళికలను భద్రతా దళాలు భగ్నం చేశాయి. తరువాత అన్ని పార్టీలు ఆపరేషన్ నిర్వహించి సురక్షితంగా శిబిరానికి తిరిగి వచ్చాయి. స్వాధీనం చేసుకున్న డంప్ మెటీరియల్ వివరాలు సింగిల్ షాట్ రైఫిల్ (ముజిల్ లోడింగ్ పైన) ఐదు ముక్కలు, . జెలటిన్ (పేలుడు పదార్థం)/రాడ్లు 35 ముక్కలు, బి జి ఎల్ హెడ్ ఏడు ముక్కలు, ఎలక్ట్రిక్ డిటోనేటర్ ఐదు ముక్కలు, నాన్–ఎలక్ట్రిక్ డిటోనేటర్ ఏడు ముక్కలు, కార్డెక్స్ వైర్ 40 మీటర్లు (సుమారుగా), నక్సలైట్ సాహిత్యం ఒక బ్యాగ్, ఆసుపత్రి వస్తువులు ఒక బ్యాగ్, మల్టీమీటర్ ఒక ముక్క, ఫ్లెక్సిబుల్ వైర్ 40 మీటర్లు (సుమారుగా) భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి .

## ఉద్యోగులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 26, ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లోని ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య బలోపేతానికి రాజ్యాంగం కలిగిన ప్రాధాన్యతను వివరించారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ ప్రజాసేవలో నిజాయితీ, కర్తవ్య నిబద్ధత అవసరమని అన్నారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను అధికారులు చదివి వినిపించారు. భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ :
“భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకొని, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పించాలని; ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వేచ్ఛను అందించాలని; అవకాశాలలో సమానత్వాన్ని చేర్చాలని; వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను కాపాడుతూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని సంకల్పిస్తున్నాము. 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన ఈ రాజ్యాంగాన్ని మేము స్వీకరించి, అమలు చేయడానికి మాకు మేమే కట్టుబడి ఉంటామని ప్రమాణం చేస్తున్నాము.” అని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, కలెక్టరేట్ ఏఓ అనంత రామకృష్ణ, ఉపాధి కల్పన అధికారి కే. శ్రీరామ్, భూగర్భ జల శాఖ అధికారి రమేష్, ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగబద్ధంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తాం...

(మొదటి పేజీ తరువాయి...)

కరకగూడెం మండలాల పరిధిలోని 159 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా డిసెంబర్ 11వ తేదీన పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. రెండో విడతలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, చంద్రుగొండ, దమ్మపేట, ములకలపల్లి, చుంచుపల్లి, పాల్వంచ మండలాల్లోని 156 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. మూడవ విడతలో ఆళ్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, ఇల్లందు మండలాల్లోని 156 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు. జిల్లా వ్యాప్తం గా ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 4,242 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, నామినేషన్ల స్వీకరణ కోసం 137 కేంద్రాలను ఏర్పాటు చేశామని, మొదటి విడతలో 47 నామినేషన్ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులు విధుల్లో ఉన్నారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాలను గుర్తించి పోలీస్ శాఖతో సమన్వయం చేసి బలగాల మోహరింపు, వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడతామని తెలిపారు. తప్పుడు సమాచారం పై నిఘా బలోపేతం చేసామని, అపోహలు, ఉద్రిక్త పరిస్థితులకు ఏమాత్రం అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, ఇది మున్సిపాలిటీ ప్రాంతాలకు వర్తించదని ప్రజలు అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రచారానికి సంబంధించి పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, ప్రచార సామగ్రి ముద్రణ ఖర్చులను అభ్యర్థులు తప్పనిసరిగా వెల్లడించాలని సూచించారు. ప్రింటింగ్ ప్రెస్‌లు, జిరాక్స్ సెంటర్లు ముద్రించిన పత్రికా, కరపత్రాలపై ఖర్చు వివరాలు స్పష్టంగా ముద్రించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని అభ్యర్థులకు, రాజకీయ నాయకులకు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠానికి, గ్రామ స్థాయిలో పారదర్శకతకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని కార్యాచరణలు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# 41 మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి...)

బుధవారం బీజాపూర్ జిల్లాలో 41 మంది మావోయిస్టులు హింస మార్గాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతి సమాజంలోకి తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. వీరిలో 12 మంది మహిళా కార్యకర్తలు 29 మంది పురుష కార్యకర్తలు ఉన్నారు, మొత్తం 1 కోటి 19 లక్షలు రివార్డ్ ప్రకటిచారు వీరు సాయుధ హింసాత్మక భావజాలానికి దూరంగా ఉండి శాంతి పురోగతి మార్గాన్ని స్వీకరించారు. 41 మంది కేడర్లలో పీ ఎల్ జి ఏ బెటాలియన్ నంబర్ ఒకటి, వివిధ కంపెనీలకు చెందిన ఐదుగురు సభ్యులు, ఏ సి ఎం లు –ముగ్గురు , ప్లాటూన్ ఏరియా కమిటీ పార్టీ సభ్యులు – 11, పీ ఎల్ జి ఏ సభ్యులు – ఇద్దరు, మిలిషియా ప్లాటూన్ కమాండర్ – నలుగురు , మిలిషియా ప్లాటూన్ డిప్యూటీ కమాండర్ – ఒకరు , మిలిషియా ప్లాటూన్ సభ్యుడు – ఆరుగురు , జనతన సర్కార్ అధ్యక్షుడు/వైస్ ప్రెసిడెంట్ /వివిధ ఆర్ పీ సి ల సభ్యుడు, డి ఏ కె ఎం ఎస్ , కె ఏ ఎం ఎస్ అధ్యక్షుడు/సభ్యుడు – తొమ్మిది మంది సభ్యులు ఉన్నారు, వీరు హింస మార్గాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతి లో చేరాలని నిర్ణయించుకున్నారు. ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బస్తర్ రేంజ్, ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి ఆర్ పీ ఎఫ్ సి జి సెక్టార్ ఛత్తీస్ గఢ్ రాయ్ పూర్,




డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ దంతెవాడ రేంజ్, డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి ఆర్ పీ ఎఫ్ ఆప్స్ బీజాపూర్ సెక్టార్ ఎస్పీ ఆదేశాల మేరకు బీజాపూర్ జిల్లాలో నిర్వహిస్తున్న మావోయిస్టు నిర్మూలన ప్రచారం కింద డి ఆర్ జి , బస్తర్ ఫైటర్, ఎస్ టి ఎఫ్ , కోబ్రా సి ఆర్ పీ ఎఫ్ దళాలు చేస్తున్న ఉమ్మడి ప్రయత్నాలకు ఆకర్షితులయ్యారు. ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న నియాద్ నెల్లా నార్ పథకం, డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్ సి ఆర్ పీ ఎఫ్ సెక్టార్ బీజాపూర్ బి.ఎస్.నేగి, బీజాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రవీంద్ర మీనా, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సూపరింటెండెంట్ అమన్ కుమార్ ఝా, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బీజాపూర్ యులాండన్ యార్క్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ శ్రజేష్ చౌహాన్, డిసి అశోక్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆప్స్ సుదీప్ సర్కార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బస్తర్ ఫైటర్ చంద్రహాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రోషన్ అహుజా ముందు లొంగిపోయారు. 41 మంది మావోయిస్టు లకు పునరావాసం సమాజంలో తిరిగి విలీనం కావడానికి అవసరమైన చట్టపరమైన ప్రక్రియ జరుగుతోంది రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమగ్ర నక్సల్ వ్యతిరేక విధానం దక్షిణ బస్తర్ ప్రాంతంలో శాశ్వత శాంతికి బలమైన పునాది వేసింది పోలీసులు, భద్రతా దళాలు, స్థానిక పరిపాలన, సామాజిక సంస్థలు ఈ ప్రాంత పౌరుల సమిష్టి సమన్వయ ప్రయత్నాలు హింస భయం సంస్కృతిని సంభాషణ అభివృద్ధి సంస్కృతిగా మార్చడంలో గణనీయమైన విజయాన్ని సాధించాయి. జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన కీలక మావోయిస్టు కార్యకర్తలు భారత రాజ్యాంగంపై విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గౌరవప్రదమైన సురక్షితమైన జీవితాన్ని గడపాలని ప్రతిజ్ఞ చేశారు. పునరావాస ప్రక్రియలో భాగంగా, ప్రతి కేడర్ కు ప్రోత్సాహకంగా ₹ 50,000 తక్షణ ఆర్థిక సహాయం వారికి అందించబడుతుంది. భద్రతా దళాల చురుకుదనం జట్టుకృషి డి ఆర్ జి , నక్సల్ సెల్, ఎస్ టి ఎఫ్ , కోబ్రా 201వ, 202వ, 204వ, 210వ బెటాలియన్లు మరియు సి ఆర్ పీ ఎఫ్ 85వ, 199వ, 170వ, 196వ, 168వ, 218వ 228వ బెటాలియన్లు ఈ కీలకమైన లొంగుబాటు ప్రక్రియలో ముఖ్యమైన పాత్ర పోషించాయి అని అధికారులు తెలియచేసారు . ఛత్తీస్ గఢ్ ప్రభుత్వ పునరావాస విధానం మావోయిస్టులను ఆకర్షిస్తోందని. లొంగిపోయిన వారి కుటుంబాలు కూడా వారు సాధారణ జీవితాలను గడపాలని కోరుకుంటున్నారని బీజాపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ "పూనా మార్గెం" విధానం వారి భవిష్యత్తు సురక్షితంగా, గౌరవప్రదంగ ఉండేలా చూసేందుకు ప్రతి అవకాశాన్ని కల్పిస్తోంది అని మిగిలిన మావోయిస్టులందరూ జనజీవన స్రవంతి లో కలిసిపోయి గౌరవంగా ఉండాలని కోరుకున్నారు.


# రైతాంగం–కార్మిక వర్గం పై ప్రధానమంత్రి కక్షపూరిత వైఖరి విరమించాలి.

♦ **వామపక్ష ప్రజాసంఘాల డిమాండ్**

**పాల్వంచ(టౌన్),నవంబర్ 26,(ప్రజా జ్యోతి ):** పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతు–కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అనుబంధ రైతు సంఘ జాతీయ నాయకుడు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం, సిపిఐ(ఎం) అనుబంధ సిఐటియు రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ దొడ్డా రవికుమార్,సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కల్లూరు కిషోర్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అనుబంధ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ బిజెపి నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం పెద్ద పెట్టుబడిదారులకే ప్రాధాన్యం ఇస్తూ రైతులను, కార్మికులను తీవ్రమైన సంక్షోభంలోకి నెడుతున్న నల్ల చట్టాలు అమలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంబానీ, ఆదాని,మాల్యా,లలిత్ మోడీ, టాటా,బిర్లా వంటి బడా వ్యాపారవేత్తలకు అనుకూలంగా చట్టాలు తీసుకువస్తూ దేశ ప్రజలను మోసం చేస్తున్నాడని విమర్శించారు. 2021లో తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు,మూడు వ్యవసాయ చట్టాలు దేశవ్యాప్తంగా విస్తృత నిరసనలకు దారితీసిన విషయం గుర్తుచేశారు. ఆందోళనల్లో రెండున్నర సంవత్సరాల పాటు పోరాటం కొనసాగినప్పటికీ, 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయినా మోడీ ప్రభుత్వానికి జాలి దయలేదని పేర్కొన్నారు. చత్తీస్ గఢ్,ఒడిశా,ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు ఆనుకొని ఉన్న దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఖనిజాలను కార్పొరేట్ దోపిడిదారులకు అప్పగించేందుకు ఆదివాసులను బెదిరించి తరిమేయడం,వారిని అండగా ఉన్న మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ పేరుతో భారీ స్థాయిలో పోలీసు–మిలిటరీ దాడులు జరపడం తీవ్ర ఖండనీయమని తెలిపారు.అమాయక ఆదివాసులపై దాడులు, చిత్రహింసలు, అక్రమ హత్యలకు పాల్పడి వాటిని ఎన్ కౌంటర్లుగా చూపిస్తున్నారని ఆరోపించారు.ఈ దుర్మార్గాలను అరికట్టాలంటే,నల్ల చట్టాలను రద్దు చేయాలంటే రైతులు, కార్మికులు,ప్రజలు ఐక్యంగా విస్తృత ఉద్యమాలు చేపట్టి దోపిడీ పాలక వర్గాలకు తగు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీసంశెట్టి పూర్ణచంద్రరావు,పి.తులసీరామ్, అన్నారపు వెంకటేశ్వర్లు,ఇట్టి వెంకట్రావు,నిమ్మల రాంబాబు,కోరే కృష్ణ, వీసంశెట్టి పద్మజ,సత్యవేణి,బి. మాధవి,ఎస్ .కే.నిరంజన్,కొంగర అప్పారావు,వై.ఎస్.గిరి,విజయ్, రంజిత్,వీరన్న,పగిడిపల్లి సంజీవరావు,బిక్కులాల్, వెంకటేశ్వర్లు,రవి,సతీష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# ఓటరు ..మదిలో..ఏమున్నదో...?




### ▾ పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి..

**చర్ల, నవంబర్ 26:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో తెలంగాణలో అందరూ ఎదురుచూస్తున్న ఎన్నికలకు నగారమోగించడంతో మండలాల్లోని రాజకీయ పార్టీలు పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం గెలుపు గుర్రాల అభ్యర్థుల వేటను కొనసాగిస్తున్నారు . రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్నికల సందడి చర్ల మండలం లో కూడా మొదలైనది చాలా రోజులుగా ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో చర్ల మండలంలోని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎంపికలతో పాటు గెలుపుపై పావులు కదుపుతున్నారు .

### ♦ సంక్షేమ పథకాలు, హామీల అమలునే ప్రధాన అస్త్రంగా కాంగ్రెస్ :

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు మాదే అనే ధైర్యంగా ధీమాగా కాంగ్రెస్ పార్టీగా నాయకులు కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికలపై దృష్టి సారించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయానికి ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు . చర్ల మండల కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన అభివృద్ధి పనులు తమకు విజయం చేకూరుస్తుంది అని వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలని ప్రజలలోకి తీసుకు వెళ్ళటానికి కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఆరు గ్యారెంటీలలో అమలు ,ఉచిత బస్సు ,ఉచిత కరెంటు, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ రుణాలు, ఉచిత గ్యాస్, మహిళకు ఇస్తున్న ప్రాధాన్యత షాదీ ముబారక్ ,కళ్యాణమస్తు, ఇవే కాకుండా పేదవారి ఇంటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తున్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నది అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది ఈ ప్రభుత్వంమేనని తెలియజేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగనుంది .విద్యా, వైద్య రంగాలలో కూడా అభివృద్ధి సాగిస్తూ చర్ల మండలంలోని చర్ల సిహెచ్ సి ఆసుపత్రి అభివృద్ధి చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చేస్తున్న కృషి కాంగ్రెస్ ప్రభుత్వం మండలానికి చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. రైతు బంధు లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన విధానాలను ఓటర్లకు తెలియజేసే లాగా కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేద ప్రజల ప్రభుత్వం అని పేదల సంక్షేమం కోసమే పనిచేస్తున్న ప్రభుత్వమని ఇచ్చిన వాగ్దానాలతో పాటు ఇవ్వని వాగ్దానాలను కూడా నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఓటర్లకు తెలియజేసే దిశగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపే ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నారని కాంగ్రెస్ శ్రేణులు మండల వాసులు అభిప్రాయపడుతున్నారు.

### ♦ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బీఆర్ఎస్:

కాంగ్రెస్ ప్రభుత్వ యొక్క వైఫల్యాలను నిరంతరం ప్రజలకు ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తు చూపుతున్న బీఆర్ఎస్ పార్టీ చర్ల మండలంలో గులాబీ జెండా పంచాయితీ ఎన్నికల్లో ఎగిరే విధంగా అభ్యర్థులను వేటను మొదలుపెట్టారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిసిలకు వ్యతిరేక నిర్ణయాన్ని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాన్ని బీసీలకు జరిగిన అన్యాయాన్ని గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ముందుకు సాగే ఆలోచనలో ఉన్నారని కూడా బిఆర్ఎస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. చర్ల మండలంలోని సమస్యలు వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మాణం , అస్తవ్యస్తంగా మారిన రోడ్లు, పంచాయతీలో నిధులు లేక డ్రైనేజీ సమస్యలు ,పల్లె ప్రకృతి వనాల పట్టింపు లేని ధోరణి ,వైకుంఠధామాల శుభ్రత లోపం ,నిధులు మంజూరు అయినా అభివృద్ధి నోచుకోని వాటిని కాంగ్రెస్ వైఫల్యాలుగా ఓటరులకు తెలియజేసే విధం గా గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని తెలియజేసే విధంగా ముందుకు సాగే ఆలోచనలో ఉన్నారని బిఆర్ఎస్ శ్రేణులు మండల వాసులు చర్చించుకుంటున్నారు. ఈ వైఫల్యాలతో మండల ప్రజలకు అవగాహన కల్పించి బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసే విధంగా గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గులాబీ జెం డాను ఎగరవేసే దిశగా ఆలోచన చేస్తున్నారని బిఆర్ఎస్ వర్గాలు అంటున్నారు.

### ♦ గెలుపుకై ఇతర పార్టీలు:

కాంగ్రెస్ పార్టీ ,బిఆర్ఎస్ పార్టీలు గెలిపే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఉన్న సమయంలో చర్ల మండలంలో ఉన్న బిజెపి పార్టీలో అంతర్గత అభిప్రాయ భేదాలు ఉన్నాయని వినికిడి. ఎన్నికలవేళ ఒకే తాటి మీదకు వచ్చి గ్రా మ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు బీజేపీ పార్టీ పోటీ ఇస్తుందో లేక అదే అభిప్రాయ భేదాలతో బిజెపి అభ్యర్థుల విజయ అవకాశాల్ని తగ్గించుకుంటుందో అని చర్ల మండల వాసులు అనుకుంటున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వామపక్షాలు సిపిఎం ,సిపిఐ కూడా ఎన్నికల బరిలో ఉండేలా ఎన్నికలలో పోటీచేసి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయడం కోసం ప్రయత్నాలను సాగిస్తున్నారని మండ ల వాసులు అంటున్నారు. బీఎస్పీ పార్టీ కూడా ఎన్నికల బరిలో ఉండి తమ గెలుపుకు వచ్చే అవకాశాలని వినియోగించుకోవాలని చూస్తున్నారు ఏది ఏమైనప్పటికి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అటు కాంగ్రెస్ పార్టీ ,ప్రధాన ప్రతిపక్షం , వామపక్షాలు "ఓటరు.. మదిలో ..ఏమున్నదో..!" అని తెలుసుకోవటానికి ఎన్నికల ఫలితాలు వచ్చేదాకా రాజకీయ పార్టీలతో పాటు మండల వాసులు కూడా అందరు వేచి చూడాల్సిందే .

## భారత రాజ్యాంగం ప్రపంచంలోనే చాలా పటిష్టమైనది

### ♦ - సింగరేణి డైరెక్టర్స్ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 26 – ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో నిర్వహించే భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని బుధవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద నిర్వహించడం జరిగింది. జిఎం(పర్సనల్ ) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిధి గా డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి ముఖ్య అతిధులు, యూనియన్ నాయకులు, శాఖాధిపతులు, అధికారులు మరియు ఉద్యోగులు పూల మాలలు వేసి, భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భముగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో నిర్వహించే ఈ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మన సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషం అని, 1947 నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగం ఆమోదం పొందినది అని, ఈ రోజుకి భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి అయినదని తెలిపారు. మన భారత రాజ్యాంగం ప్రపంచం లోని చాలా పటిష్టమైనది అని, 2015 న భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్



అంబేద్కర్ 125 వ జయంతి సంధర్భముగా ప్రతీ ఏడాది నవంబర్ 26 వ తారీఖుని భారత రాజ్యాంగ దినోత్సవము గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని "హమారా సంవిధాన్–హమారా స్వాభిమాన్" అనే థీమ్ తో భారత దేశమంతటా నిర్వహించుకుంటున్నామని, ప్రజలే పాలకులుగా రూపు దిద్దుకున్న మన భారత దేశానికి ఒక దశ, దిశ కల్పించడం కోసం రాజ్యాంగ రూపకల్పన చేశారని, భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారిని మనం మరిచిపోలేమన్నారు. ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రెటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్.వెంకటా చారి, ఎస్టి లైసన్ ఆఫీసర్ కే.హాతిరామ్, ఎస్సి & ఎస్టి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర రావు, డిజిఎం (పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సైన్స్ ఇన్స్పైర్ అవార్డులో మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ




**ఇల్లందు, నవంబర్ 26, ప్రజాజ్యోతి:** కొత్తగూడెంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్ లో జరిగిన సైన్స్ ఇన్స్పైర్ అవార్డ్స్ యంఏఎన్ఏకె 2024–25 ఎగ్జిబిషన్ లో నెంబర్ 2 బస్తి మాస్టర్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ బి రామకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సైన్స్ ఇన్స్పైర్ అవార్డ్స్ యంఏఎన్ఏకె 2024–25 ఎగ్జిబిషన్ లో ఆరవ తరగతి విద్యార్థి సాయి కుషి కోరి, ఏడవ తరగతి విద్యార్థులు శశాంక్, వికాస్ లు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## బట్టి విక్రమార్క కుమారుడి నిశ్చయతాంబూలాల వేడుకలో ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,నవంబర్–26 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య నిశ్చయతాంబూలాల వేడుక కుటుంబ సభ్యులు,ప్రముఖుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ సతీసమేతంగా హాజరై, కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.వేడుక అనంతరం ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క కుటుంబంతో ప్రత్యేక అనుబంధం ఉందని, సూర్య విక్రమాదిత్య నిశ్చితార్థానికి హాజరవడం చాల ఆనందాన్ని ఇచ్చిందని వధూవరులు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, అభిమానులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

## మాజీ మంత్రి వనమాను మర్యాదపూర్వకంగా కలిసిన తాటి



**ములకలపల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి:** మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావును పాల్వంచ పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై కొద్దిసేపు చర్చించుకున్న వారిరువురు పార్టీలో పరిస్థితులపై సమీక్షించుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ అని చెప్పుకుంటున్న మెచ్చ నాగేశ్వరరావు లు సీనియర్ నాయకులను గౌరవించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. జిల్లాలో జరుగుతున్న పరిణామాలు తీవ్రంగా బాధిస్తున్నాయని వనమా తెలిపారని ఆయన పేర్కొన్నారు.

## నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం

- అభినందించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, నవంబర్– 26 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించి బుధవారం అసెంబ్లీ వేదికపై ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వయంగా హాజరై శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే ఆదినారాయణ, ఈ విజయం నవీన్ యాదవ్ వ్యక్తిగత ప్రజాదరణకు, సేవా ధోరణికి, అలాగే కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. జూబ్లీహిల్స్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో నిజాయితీగా పోరాడినందుకు ఈ ఫలితం సముచిత ప్రతిఫలం అని అన్నారు.జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సందేశాన్ని ఇస్తోందని, నవీన్ యాదవ్ ప్రజల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఆయన ప్రమాణస్వీకార వేడుకకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.

# నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకు సింగరేణి గర్జన

- సత్తుపల్లి జి.ఎం కార్యాలయం ముందు ధర్నా
- జి.ఎం కు వినతిపత్రం ఇచ్చిన ఐక్య కార్మిక సంఘాల నాయకులు




**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 26 – ప్రజాజ్యోతి:** స్థానిక సత్తుపల్లి పట్టణంలో కార్మిక భద్రతా చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చిన కేంద్ర నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ ఐక్య కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు.కార్మికుల హక్కులను రక్షించేందుకు రూపుదిద్దుకున్న అనేక కార్మిక చట్టాలను చెల్లాచెదురుగా చేసి , వాటిని నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వాటి అమలును వెంటనే రద్దు చేయాలని జే.ఏ.సి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ డిమాండ్ చేస్తూ సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ కార్మిక సంఘాల నాయకులు , ఉద్యోగుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా , రద్దు చేయాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.సత్తుపల్లి కార్మిక నాయకులు మాట్లాడుతూ...కార్మికులను తక్కువ జీతాలతో, హక్కులు లేని వాతావరణంలో కట్టుబానిస కార్మికులుగా మార్చేందుకు కార్పొరేట్ ప్రోత్సాహంతో కేంద్ర ప్రభుత్వం 29 కార్మికుల భద్రత చట్టాలను మార్చిందని తీవ్రంగా విమర్శించారు. నాలుగు కోడ్స్‌లో ఉన్న మార్పులు కార్మిక భద్రత , జీతభత్యాలు , కార్మిక హక్కులు , యూనియన్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో కీలకమైన కార్మిక వర్గాన్ని బలహీనపరచే ఈ నిర్ణయం వెంటనే రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్ , ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ , సిఐటియు ప్రతినిధి కార్తీక్ , ఐఎన్టీయూసీ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ , నాగేశ్వరరావు , కోటి , ఏఐటీయూసీ నాయకులు భరణి , నరసింహారావు , ప్రసాద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నాలుగు కోడ్ లను వ్యతిరేకిస్తూ జి.ఎంకు మెమోరాండం






**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 26 – ప్రజాజ్యోతి:** 29 చట్టాలుగా ఉన్న లేబర్ కోడ్స్ ను 4 కోడ్ లుగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఐఎన్టియుసి, ఏఐటియుసి, సిఐటియు, టీబీజీకేస్, సంఘాలాన్ని కలిసి జాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం ఆఫీస్ నందు ఎస్వో.టు.జి.యం కోటిరెడ్డి కు మెమరాండం ఇచ్చిన ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,సిఐటియు విజయగిరి శ్రీనివాస్,టిబిజికేస్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ,వారితోపాటు అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుట్టిక రాజేశ్వరరావు, సెంట్రల్ మెంబర్ వీరస్వామి, నరసింహారావు, గడప రాజయ్యలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం రోజున సింగరేణి వ్యాప్తంగా కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్ వద్దకు మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో పనిచేయు ఉద్యోగులందరూ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు, అలాగే ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, టీబీజీకేయస్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, గోపు కుమార్ స్వామి,ఎం.డి సత్తార్ పాష, సిహెచ్ సాగర్, ఈ.మోహన్ రెడ్డి, కే నటరాజ్, మల్లికార్జున్ రావు, సెంట్రల్ నాయకులు, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, ఏం కొమరయ్య, బ్రాంచ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, గుడివాడ సీతారామరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వెంకటస్వామి, వై శంకర్, బాలు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ భరత్, చందులాల్, భానుకమల్, సలిగంటి తిరుపతి, రమేష్, బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, రాంధాని, కుడిపూడి సత్యనారాయణ, సాంబమూర్తి, కొప్పుల కుమార్, ఖాజా పాష, వై ఈశ్వర్, తెల్లాకుల రమేష్, డి. శ్రీనివాస్, శ్రీనివాస్, రమేష్, కిరణ్, ఏఐటీయూసీ నాయకులు మధు కృష్ణ, కమల్, ప్రసాద్, సాంబమూర్తి, గుమ్మడి వీరయ్య, టీబీజీకేఎస్ నాయకులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు డిఎల్ఆర్ కార్మికులు, మిత్రులు శ్రేయోభిలాషులు ఉద్యోగులందరూ ధర్నాలో పాల్గొని విజయవంతం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

- కలిసి వచ్చే పార్టీలతో పొత్తులకు సిద్ధం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



**ములకలపల్లి, నవంబర్ 26,ప్రజా జ్యోతి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా చాటుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా చాటుతుందని అట్లాగే కలిసివచ్చే రాజకీయ పార్టీలతో పోటీ చేస్తామని తెలిపారు. గతంలో సిపిఎం పార్టీ నుండి గెలిచిన ప్రజా ప్రతినిధులు నీతి నిజాయితీతో కూడిన పరిపాలన ప్రజలకు అందించారని గుర్తు చేశారు. అవినీతికి తావు లేనటువంటి పరిపాలన కావాలంటే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,నాయకులు పోడియం వెంకటేశ్వర్లు, గౌరీ నాగేశ్వరరావు మాలోత్ రావుజ,వూకంటి రవికుమార్,నిమ్మల మధు, పాయం అమల తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై రాజకీయ వివక్షత దుర్మార్గం

- బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గాదెగోని వెంకటేష్ గౌడ్



**ములకలపల్లి, నవంబర్ 26,ప్రజా జ్యోతి:** రిజర్వేషన్ల విషయంలో బీసీలకు కాంగ్రెస్ సర్కార్ మరోసారి నమ్మక ద్రోహం చేసిందని బీసీ విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గాదెగోని వెంకటేష్ గౌడ్ అన్నారు. రిజర్వేషన్లపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా 17.08 శాతమే కల్పిస్తూ బీసీలను తీవ్రంగా అన్యాయం చేస్తున్నారన్నారు. 42.% బీసీ రిజర్వేషన్ కల్పిస్తామని ఇన్నాళ్లు ఆశలుచూపి ఉన్న కోటాలోనే 10% కోత పెట్టడం దుర్మార్గం అని అన్నారు. రాష్ట్రంలో 12,735 స్థానాల్లో బీసీలకు దక్కింది కేవలం 2176, స్థానాలే అని. 17 జిల్లాలలో బీసీలకు 20 శాతం లోపే ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక్క సీటు దక్కలేదని, బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి జిల్లాలో గతం కంటే 8 సీట్లు తక్కువ వచ్చాయన్నారు. బీసీ సమాజం ఇవన్నీ గమనించి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పై ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు.

# సైన్స్ ఫెయిర్ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందిస్తాయి

♦ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు






**కొత్తగూడెం, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** 53వ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శిస్తున్న ఈ ఎక్స్పరిమెంట్స్ అన్ని ప్రతి విద్యార్థి వరకు చేరిన నాడు ఈ ప్రదర్శన సఫలీకృతం అవుతుంది , అందుకు ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసుకున్నందుకు జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యా శాఖాదికారికి, ఇతర బాధ్యులకు అభినందనలు తెలిపారు. ఈ నెల 25, 26,మరియు 27 తేదీలలో జరుగుతున్న జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ లు విద్యార్థులలో వైజ్ఞానిక పరిజ్ఞానం, తాత్విక ఆలోచనలు మరియు సృజనాత్మక పెంపొందించుతా యని అన్నారు. నేటి ఈ సైన్స్ ఫెయిర్ లే రేపటి మానవ జీవనానికి అధునాతన సౌకర్యాలకు మార్గాలు అని పేర్కొన్నారు. నేడు ప్రపంచ ఉపయోగిస్తున్న టెక్నాలజీ విద్యార్థుల ప్రయోగాల ద్వారా అభివృద్ధి సాధించినది అని తెలిపారు. సాంబశివ రావు సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించి విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంకా కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి , ప్రభత్వ పరీక్షల విభాగం జిల్లా కార్యదర్శి మాధవరావు , జిల్లా విద్యా శాఖ కో ఆర్డినేటర్లు సతీష్ , సైదులు , నాగరాజశేఖర్ , జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి నీరజ. చుంచు పల్లి , జూలూర్పాడ్ , లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ మండల విద్యా శాఖాధి కార్యులు బాలాజీ , ఝుంకీలాల్ , కృష్ణయ్య , సత్యనారాయణ మరియు వివిధ పాఠశాలల హెడ్ మాస్టర్లు సంజీవ రావు , ద్రౌపది, వాణి , లక్ష్మి , వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు మీడియా ఇంచార్జ్ రాములు, దస్తగిరి , జహంగీర్ షరీఫ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 19 క్రికెట్ లో ఇల్లెందు విద్యార్థి ప్రతిభ



**ఇల్లెందు, నవంబర్ 26, ప్రజాజ్యోతి:** రాష్ట్రస్థాయి అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీల్లో ఇల్లెందు మైనారిటీ పాఠశాల విద్యార్థి ఎస్.కె షాహిద్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీల్లో ఖమ్మం జట్టు మూడవ స్థానంలో నిలిచింది. ఖమ్మం జట్టులో ఎస్ కె షాహిద్ తన అద్భుతమైన ఆటతో జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల ఆర్ఎల్సి అరుణకుమారి, విజిలెన్స్ సీతారాములు, ప్రిన్సిపల్ హుస్సేన్, పీడి నజీముద్దీన్, సైదులు అశోక్, సాదిక్, ప్రసాద్, ఉషా రాణి, రజిని, శిరీష లు అభినందనలు తెలిపారు.

## అంగన్ వాడి కేంద్రానికి ఫ్యాన్ వితరణ



**చర్ల, నవంబర్ 26:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ మండలంలోని అంగన్ వాడి కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భగా లింగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాపురంపాడు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించినప్పుడు అక్కడ పిల్లలు సిలింగ్ ఫ్యాన్ లేక ఇబ్బంది పడుతున్నారని గ్రహించి వెంటనే స్పందించిన యువ న్యాయవాది సంతోష్ కుమార్ సీలింగ్ ఫ్యాన్ తెప్పించి అంగన్వాడి కేంద్రం టీచర్ కృష్ణవేణి కి వితరణ గా అందజేశారు. అడిగిన వెంటనే స్పందించి సీలింగ్ ఫ్యాన్ వితరణ గా అందజేసిన పరిటాల సంతోష్ కుమార్ ను విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పుర ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోగికార్ రామలక్ష్మణ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీల చట్టాల ప్రకారం నోటిఫికేషన్ ఇవ్వాలి

♦ జిఎస్ పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ



**చర్ల, నవంబర్ 26:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల త్వరలో జరుగనున్న సందర్భంగా ఎన్నికల కమిషన్ గిరిజనులు షెడ్యూలు ప్రాంత పంచాయతీ రాజ్ ఫెసా చట్టం 1998 నియమాలు 2011 రూల్స్ గుర్తుకు రావడం లేదని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ బుధవారం నాడు ఒక ప్రకటనలో మండి పడ్డారు.
తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ లో రిజర్వేషన్లపై చేయబడిన 50% పరిమితిని తొలగించడానికి రాజ్యాంగ 81 వ సవరణ చట్టం 2000 సంవత్సరంలో చేయబడినది అని ఇది రాజ్యాంగంలోని 16వ ఆర్టికల్ కు 4– బి క్లాజును చేర్చడం ద్వారా లోపాన్ని సరిదిద్దుంది. 50శాతం రిజర్వేషన్లు మించరాదు అనే నియమం చెల్లదు అని రాజ్యాంగం 81 వ సవరణ ద్వారా ఎంత శాతం రిజర్వేషన్లు అయినా రిజర్వేషన్ ఇవ్వవచ్చు ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసు తీర్పులో సుప్రీంకోర్టు 9 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం 6:3 మెజారిటీ తీర్పులో ఎస్సీ రిజర్వేషన్ ఎస్టి రిజర్వేషన్లను వేరు వేరుగా చూడాలని తెలిపిందని అన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతం సర్పంచులు, వార్డు నెంబర్ల నోటిఫికేషన్ చెల్లదు ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేసిందని షెడ్యూల్ ప్రాంత పంచాయతీరాజ్ ఫెసా చట్టం 1998 మరియు నియమాలు 2011 రూల్స్ జీవో ఎంఎస్ నెంబర్ 66. తేదీ 24/03/2011. ప్రకారం షెడ్యూల్ ప్రాంతం సర్పంచుల, వార్డు మెంబర్ల నోటిఫికేషన్ ఇవ్వవలసి ఉన్నదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వనవాసీ నిలయంకు బియ్యం వితరణ



**చర్ల, నవంబర్ 26:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు విజయవాడ వాస్తవ్యులు కొత్త సరళ – కృష్ణ దంపతులు వారి మనవరాల్లు అనియా – అన్నిక జన్మదినం సందర్భంగా 50 కేజీల బియ్యం, ఉదయం టిఫిన్, రాత్రి భోజన ఏర్పాట్లు చేసి తమ ఔదార్యం ప్రదర్శించారు. చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన ప్రముఖ రైతు స్వర్గీయ పరుచూరి వెంకయ్య కుమార్తె అయిన సరళ దంపతులు ఇతర ప్రాంతంలో స్దిరపడినా వీరు ప్రతి ఏటా లింగాపురం పాఠశాల విద్యార్ధులకు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నారు . ఇదే క్రమంలో ఈ ఏడాది మారుమూల అటవీప్రాంత గ్రామాలకు చెందిన ఆదివాసీ విద్యార్ధుల చదువులకు తమ సహకారందించడం విశేషం. ఈ సందర్భంగా అనియా – అన్నిక ల తల్లిదండ్రులు శృతి, సూరజ్, కార్యక్రమం కు సహకరించిన పరుచూరి వెంకట నర్సయ్య, మనోహర్ ప్రసాద్ లకు నిలయ కమిటీ కృతజ్ఞతలు తెలియచేసింది. ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, నిలయ కమిటీ అద్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ ఉపాద్యక్షులు వేములపల్లి ప్రవీణ్ బాబు, బందా స్వరూప, పోలిన రమాదేవి, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, లవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆదివాసిలకే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వాలి: చర్ల ఆదివాసి జేఏసీ



**చర్ల, నవంబర్ 26:(ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రంలో బుధవారం ఆదివాసి జె ఏ సి చర్ల మండలం ముఖ్య సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేసారు . ఈ సందర్భగా వారు మాట్లాడుతూ చర్ల మండలంలో గ్రామపంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా ఆదివాసులని కేటాయించాలి అని చర్ల మండలంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీలను డిమాండ్ చేయడం జరిగింది. "లంబాడ" ఆధ్యర్థులను సర్పంచలుగా కేటాయిస్తే ఆరాజకీయపార్టీని 26 గ్రామపంచాయితీ ఎన్నికల్లో బహిస్కరిస్తాం అని హెచ్చరించారు. తెలంగాలో చట్ట బద్దతలేని లంబాడలకు ఏరకంగా అజర్వేషన్లు గడిచిన 49 సంవత్సరాలుగా అనుభవిస్తున్నారని ఇది ఆదివాసులకు ఛారిత్రక అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు, లంబాడల మూలంగా సామాజిక, ఆర్థిక రాజకీయ అవకాశాలను ఆదివాసులు కోల్పోతున్నరని చివరికి ఆదివాసులు ఉనికి, సంస్కృతి, సంప్రదాయాలు ప్రస్నార్థకం అవుతున్నాయాన్నారు . తెలంగాణ ప్రాంతంలో అక్రమంగా రాజ్యాంగ విరుద్ధంగా చట్టబద్దత లేని లంబాడల సమస్యపై దీర్ఘకాలిక " ధర్మయుద్ధం ' కోన సాగిస్తామని ఆదివాసి సంఘాల జె ఏ సి ముఖ్య నాయకులు 'ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్రకన్వీనర్ ఇరప. రాజు దొర, చర్ల మండలం ఆదివాసి జె ఏ సి చైర్మన్ కోరం. సూరిబాబు పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో చర్ల మండలం ఆదివాసి సంక్షేమ పరిషత్ అధ్యక్షులు కంగాల. అధిరామ్, మూల వాసి సంఘం రాష్ట్ర నాయుకులు మడకం. చందు, కాక నరసింహారావు తది తరులు పాల్గోన్నారు.

## లొంగిపోయిన మావోయిస్టులకు స్మార్ట్ ఫోన్ లు పంపిణీ

**చర్ల, నవంబర్ 26:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ రాష్ట్రం లోని సుక్మా జిల్లాలో ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన 25 మంది మావోయిస్టులకు 5 జీ స్మార్ట్ ఫోన్ లు పోలీసులు పంపిణి చేసారు. సాంకేతికంగా వారిని శక్తి వంతంగా చేసేందుకు ఫోన్ లు పంపిణీ చేశారు అగ్నాతంలో ఉన్న మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం తమ ప్రయత్నాలను చేస్తుందని తెలిపారు సుక్మా పునరావాస కేంద్రంలో ఉన్న మాజీ మావోయిస్టులకు ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ మార్గదర్శకత్వంలో అధిఖ నాణ్యత కలిగిన ఫోన్ లను జిల్లా కలెట్టర్ దేవేష్ కుమార్ ధృవ్, ఎస్పీ కిరణ్ చవాన్ లు పంపిణీ చేశారు.



# ఘనంగా భారత రాజ్యాంగ 75వ ఆమోద దినోత్సవం



**భద్రాచలం, నవంబర్ 26,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడికి హక్కులు కల్పించడానికి అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం మనకు గౌరవం ఇచ్చిందని, ఈ రాజ్యాంగం వల్లనే మన దేశం గౌరవించబడుతుందని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ని అనుసరించి జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రాథమిక హక్కు అందజేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం కారణంగా ప్రజాస్వామ్యం ఉనికిలోకి వచ్చిందని, దేశంలోని ప్రతి వ్యక్తి స్వతంత్రుడయ్యాడని పేర్కొన్నారు. అనంతరం యూనిట్ అధికారులు సిబ్బంది కలిసి సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజును శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏవో సున్నం రాంబాబు, డి ఎం జి సి సి సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, హెచ్ ఎన్ టి సి ఉదయ్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ ఐటీడీఏ కార్యాలయం వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తూము లక్ష్మీనరసింహదాసు 235వ జయంతి మహోత్సవాలు

- రామయ్యను దర్శించుకున్న హోంశాఖ కార్యదర్శి సీవీ ఆనంద్ దంపతులు
- భద్రాద్రి రామయ్యకు అభిషేకం



**భద్రాచలం, నవంబర్ 26,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం రాజా శ్రీ తూము లక్ష్మీనరసింహదాసు 235వ జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా ఉదయం దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు ఆధ్వర్యంలో ఆలయం నుంచి భద్రగిరి ప్రదిక్షణ ప్రారంభమైంది. ఈ ప్రదర్శన రామాలయం , సూపర్‌బజారు సెంటరు, రాజవీధి మీదుగా తిరిగి ఆలయంకు చేరుకుంది. అనంతరం చిత్రకూట మండపంలో భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే దేవస్థానం రామాయణపారాయణదారులు రచించిన శ్రీ రాజా తూము లక్ష్మీనరసింహదాసు చరిత్ర గ్రంధాన్ని దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సంస్కృత పండితులు శ్రీ మన్నారాయణాచార్యులు, తూము నరసింహదాసు వంశీకులు పాల్గొన్నారు.

**రామయ్యను దర్శించుకున్న రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి సీవీ ఆనంద్**

అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి వారిని రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి సీవీ ఆనంద్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం భద్రాచలంకు చెందిన బోగాల శ్రీనివాసరెడ్డి కుమార్తెతో సీవీ ఆనంద్ కుమారుని వివాహం జరగనుండటంతో కుటుంబ సమేతంగా దర్శించుకొని స్వామి వారి ఆశీర్వచనం తీసుకున్నారు. అలాగే రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు డైరెక్టర్ ఎఆర్ శ్రీనివాస్ కూడా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం, తీర్ధ ప్రసాదాలను దేవస్థానం ఈవో కె.దామోదరరావు అందజేశారు.





# ప్రైవేటు ఫ్యాక్టరీలు అడ్డుపడ్డ ఆగలే

- హైయెస్ట్ పర్సంటేజ్ సాధించిన ఆయిల్ ఫామ్ రైతు సంఘం
- రైతును ఆర్థికంగా నిలబెట్టేందుకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదు..
- ఆలపాటి రామచంద్ర ప్రసాద్ తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంఘం అధ్యక్షులు



**అశ్వారావుపేట, నవంబర్ 26,ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ రైతును ఆర్థికంగా నిలబెట్టేందుకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయిల్ ఫామ్ రైతుసంఘం అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో ప్రైవేట్ ఫ్యాక్టరీలైనా గోద్రెజ్, ప్రియోనిక్ తో సహా 5, ప్రభుత్వ ఆయిల్ సంస్థలు ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రమోహన్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ యశ్మిన్ ఫాష, హార్టికల్చర్ ఏడి సరోజినీ సమక్షంలో ఆయిల్ ఫెడ్ సంఘం అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, బండి భాస్కర్, రైతులు సమావేశం అయ్యారు. ప్రైవేటు ఫ్యాక్టరీలు హైయెస్ట్ పర్సంటేజ్ విషయంలో అడ్డుపడ్డ 20.01 పర్సెంటేజ్ సాధించామని, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ లో కొంచెం ఇబ్బందికరంగా ఉన్నా ఈ పర్సంటేజ్ వల్ల రైతుకు ధర తగ్గకుండా ఉండే అవకాశం ఉందన్నారు. అశ్వారావుపేట అప్పారావుపేట ఫ్యాక్టరీలను ఫ్యాక్టరీలలో వచ్చే పర్సంటేజ్ ను కలిపి హైయెస్ట్ పర్సంటేజ్ ను తీయాలని కానీ ఆ నిర్ణయాన్ని రైతుసంఘం వ్యతిరేకించి ఏ ఫ్యాక్టరీలో హైయెస్ట్ పర్సంటేజ్ వచ్చిందో అదే ఇవ్వాలని కోరామన్నారు. అందుకు ప్రైవేట్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు వ్యతిరేకించాయని కానీ రైతుల ఆకాంక్షను గుర్తించిన ప్రభుత్వం టీఎస్ ఆయిల్ ఫేడ్ 20.01 శాతం గెలలపై, 10.08 శాతం గింజలపై ఇచ్చేందుకు ఆమోదం తెలపటమే కాకుండా, కెర్నల్ ఆయిల్ పై రైతులకు వాటా ఇచ్చేందుకు కేంద్రానికి లేఖ ద్వారా అధ్యయనానికి సిఫారసు చేసినట్లు తెలిపారు. హైయెస్ట్ పర్సంటేజ్ ఇచ్చేందుకు సుముకత వ్యక్తం చేసిందన్నారు. రైతులను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఇటువంటి మంచి నిర్ణయం తీసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, జనగామ రైతులు పాల్గొన్నారు.

# కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ పనులను పర్యవేక్షించిన పర్సనల్ జిఎంలు





**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 26 – ప్రజాజ్యోతి:** పర్యవేక్షించినఈ వార్షిక సంవత్సరం 2025-26 లో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది అందులో భాగంగా బుధవారంన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం నందు కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్స్ను, క్రీడాకారుల కొరకు ఏర్పాటు చేసిన వసతి గృహాలను సంబంధిత అధికారులతో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ మరియు జిఎం పర్సనల్ (ఈఈ సెల్ & ఆర్.సి) ఎజెఎం మురళీధర్ రావు కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కబడ్డీ టోర్నమెంట్ ఈనెల 28 నుండి 30 వరకు నిర్వహించడం జరుగుతుందని, అందుకు కావలసిన పనులను ఏమాత్రం నిర్లక్ష్యము, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, వివిధ కమిటీలుగా ఏర్పడి కంపెనీ లెవెల్ లో నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎంసి.పాస్నెట్, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, సిహెచ్. అశోక్, పరసా శ్రీనివాస్, నరేందర్ రెడ్డి ఆదేశించారు. అలాగే ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన గ్రౌండ్ ప్రిపరేషన్ పనులను గూర్చి గ్రౌండ్ నందు పర్యటించి ఎటువంటి లోటు పాటులు జరగకుండా చూసుకోవాలని స్పోర్ట్స్ సూపర్వైజర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ జిఎంలతో పాటు డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, సీనియర్ పిఓ మతిన్, డివై ఎస్ఈ (సివిల్) కే. రాజా రామ రావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎంసి.పాస్నెట్, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, సిహెచ్. అశోక్, పరసా శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్ బి. భీముడు, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ సిహెచ్.సాగర్, కే. శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కే గులాం గౌస్ మరియు ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పొత్తులు లేవు – దమ్మపేటలో అన్ని స్థానాల్లో సిపిఎం పోటీ



**దమ్మపేట,నవంబర్–26 (ప్రజా జ్యోతి):** సిపిఎం పార్టీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో, బుధవారం దమ్మపేట పట్టణ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండవ విడత దమ్మపేట గ్రామపంచాయితీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ 14 వార్డులలో మరియు సర్పంచ్ పదవికి పోటీ చేయాలని శాఖ ఏకగ్రీవంగా నిర్ణయించింది. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం మండల కార్యదర్శి శ్రీ మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో ఎటువంటి పొత్తులు ఉండబోవని, మిగతా పార్టీలు కలిసి వస్తే పరిశీలిస్తామని, లేకపోతే ఒంటరిగానే అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీ దొడ్డా లక్ష్మీనారాయణ, టౌన్ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్ రావు, శాఖ సభ్యులు చామర్తి సాయిప్రసాద్ శాస్త్రి, మురహరి రఘు, శీలం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది- కొత్వాల

**పాల్వంచ(టౌన్),నవంబర్ 26(ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైందని,దీక్షను భక్తిపూర్వకంగా ఆచరిస్తే భగవత్ సాక్షాత్కారం లభిస్తుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆయన దంపతులు పూజలు నిర్వహించారు.41 రోజుల దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడి కట్టుతో శబరిమలై దర్శనానికి బయలుదేరుతున్న అయ్యప్ప భక్తులను కొత్వాల దంపతులు అభినందించి,వీడ్కోలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ,"నిత్యం భగవత్ నామస్మరణ చేస్తే భగవంతుని సాక్షాత్కారం తప్పకుండా లభిస్తుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాల్వ భాస్కరరావు స్వామి,కనగల రాంబాబు,మిరియాల కమలాకర్ స్వామి, మల్లెల నాగేందర్ స్వామి,వనమా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి తీరాన ఇసుకాసురుల హవా...

- అంతా నా ఇష్టం అంటున్న ఆ ఒక్కడు,
- బహిరంగంగా ఇసుక దందా జరుగుతున్న అధికారులు, నిమ్మకుని రేతినట్లు వ్యవహారిస్తున్న వైనం,




**అశ్వాపురం, నవంబర్ 26, ప్రజా జ్యోతి దినపత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని పాములపల్లి గ్రామంలోని గోదావరి తీరాన ఇసుక దొంగల హవా పగలు రాత్రిలు తేడా లేకుండా బహిరంగంగా ఇసుక దందా సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు గోదావరి తీరంలో ప్రాజెక్టు కోసం దాని కట్ట నిర్మాణం కోసం భారీ ఇసుకను తీస్తున్నరని ఇప్పటికీ 300 నుంచి 400 లారీలు ఇసుకను కట్ట పక్కన పోశారని గ్రామస్తులు చెప్పుకొస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట గోదావరి కీ 20నుంచి 30 టాక్టర్లు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టింపు లేని విధముగా ఉన్నారని అధికారుల అనుమతి లేనిదే ఇంత పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరిగే అవకాశం లేదని , ముడుపులే అధికారులు నిర్లక్ష్యానికి కారణమెమోననితెలుస్తుంది! ఈ దందా బడబాబు కనుసన్నల్లో నడుస్తుందని ప్రజల అనుమానం. పాములపల్లి భట్టిలగుంపు మార్గం మీదుగా ఇసుక ట్రాక్టర్ రాకపోకలు జరగడంతో దుమ్ము కమ్మేసి రహదారులు గుండా నడవడం నరకయాతనగా మారింది. అధిక వేగంతో ట్రాక్టర్లు తిరగడం వల్ల స్కూల్ కి వెళ్లే పిల్లలు వృద్దులు రోడ్డు మీద తిరగడానికి ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు పాములపల్లి గోదావరి తీరాన అక్రమ ఇసుక తవ్వకాలపై సంబంధితఅధికారులు చొరవ తీసుకుని దర్యాప్తు చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న మండల ప్రజలు

## 1టౌన్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన డిఎస్పీ

- పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై బాధ్యతగా కృషి చేయాలి
- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహనా కల్పించాలి






**కొత్తగూడెం నవంబర్ 26 (ప్రజాజ్యోతి ):** కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ బుధవారం కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను డిఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎస్సైలు రాకేష్,విజయ కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి ఆరు పంచాయతీలలో నామినేషన్లు స్వీకరిస్తున్నాం

- -ఎంపీ ఓ వెంకటేశ్వరరావు



**పినపాక,నవంబర్ 26(ప్రజాజ్యోతి ):** రేపటి నుండి సర్పంచ్, వార్డు మెంబర్లకు పినపాక మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలలో నామినేషన్లు స్వీకరిస్తున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మాట్లాడారు. 23 గ్రామపంచాయతీలకు 6 గ్రామపంచాయతీల వద్ద నామినేషన్లు స్వీకరిస్తున్నట్లుగా తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. పినపాక, సీతంపేట, బయ్యారం, జానంపేట, దుగినే పల్లి , జగ్గారం పంచాయతీల వద్ద ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని తెలియజేశారు.

## అండర్ 14 క్రికెట్ సెలక్షన్స్ లో ప్రతిభ కనబరిచిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు



**భద్రాచలం టౌన్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి )** భద్రాచలం జూనియర్ కాలేజీ మైదానంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 క్రికెట్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ క్రికెట్ సెలక్షన్స్ లో రెండు జిల్లాల నుంచి 105 క్రీడాకారులు పాల్గొన్నాగా అందులో భద్రాచలం కి చెందిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ నుండి ఏడుగురు క్రీడాకారులు ఎస్ జి ఎఫ్ సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల తేజ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు

- రాజ్యాంగం చాలా విలువైనది. మాకు దైవస్వరూపం
- మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్



**అశ్వాపురం, నవంబర్ 26,ప్రజాజ్యోతి దినపత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం పూల మార్కెట్ సెంటర్ నుంచి మండల కార్యాలయానికి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పాలాభిషేకం చేసి పూలదండలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెట్టు సురేష్ మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దిశ దశ తెలియజేసిందని భారత రాజ్యాంగం భారత దేశంలో SC. ST. BC మైనార్టీ ప్రజల స్వేచ్ఛగా సమానత్వంగా జీవించడంలో రాజ్యాంగ పాత్ర ఎంతో ఉందన్నారు . భారత దేశంలో రాజ్యాంగం లేనప్పుడు దళితులు, గిరిజనులు,పరిస్థితి చాలా దీనంగా ఉండేదని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రచించిన తరువాత దళితులు, పేద వాళ్ళ జీవితంలో వెలుగులు వచ్చాయని ఈ సందర్భంగా తెలియజేశారు. భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని చదివి జ్ఞానాన్ని పెంచుకోని భవిష్యత్ తరాల కోసం పోరాటం చేయాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కొన్ని పార్టీలు వాళ్ళ అవసరం కోసం కొన్నిసార్లు సవరణలు చేశారని అది ముమ్మాటికి తప్పేనని అలాంటి పనులు మానుకోవాలని హెచ్చరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో. జూపల్లి ధ్రువ కుమార్. దేవరాజ్ (HWPM). బత్తుల అనిల్ కుమార్. చెట్టి మనోజ్ . వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప భక్తులకు నరెడ్ల శ్రీను దంపతుల వంటగిన్నెలు వితరణ



**ఆళ్ళపల్లి.నవంబర్.26.ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని అయ్యప్ప దీక్షాదారుల కోసం శ్రీనివాస మినరల్ ప్లాంట్ ప్రొప్రైటర్ నరెడ్ల శ్రీను, వారి సతీమణి సరస్వతి దంపతులు, తమ కుమార్తెలు అర్చన, రచన, కీర్తనతో కలిసి సుమారు ₹13,000 విలువైన వంటగిన్నెలు సెట్టును వితరణ చేశారు. ప్రతి సంవత్సరం 40 నుంచి 60 మంది స్వాములు దీక్ష తీసుకుంటారని, వారు భిక్ష ఏర్పాటు చేసుకునే క్రమంలో వంటగిన్నెలను అద్దెకు తీసుకోవడం కష్టం అవుతుందని శ్రీను దంపతులు పేర్కొన్నారు. 41 రోజుల కఠోర దీక్ష చేసే స్వాములకు సొంతంగా వంట గిన్నెలు ఉండాలనే ఉద్దేశంతో ఈ వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పానుగంటి వెంకటేశ్వర్లు, ఎం. సదానంద చారి, కె. యుగంధర్, బోడకుంట భిక్షం, కసనబోయిన వెంకన్న, జగన్ స్వామిలతో పాటు పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.